
www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



## తెలంగాణ దిక్సూచి

గురువారం | 04 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08



జర్నలిస్టుల సమస్యల సాధనకై కలం సైన్యం గర్జించింది. ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యల సాధనకు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దాపురించింది. పాలకులు అనుసరిస్తున్న నిర్లిప్తతపై అక్షర దండోరా మోగించింది. అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, చిన్న మధ్య తరహా పత్రికల పెండింగ్ బిల్లులు, అప్ గ్రేడ్, కొత్త ఎంపానల్ మెంట్ తదితర అంశాలపై గొంతెత్తింది. న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వం చిత్తశుద్ధి కొరవడింది. అందుకు నిరసిస్తూ టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ సారథ్యంలో చేపట్టిన మహా ధర్నా గ్రాండ్ సక్సెస్ అయ్యింది. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు బుధవారం చేపట్టిన మహా ధర్నాను పురస్కరించుకొని కొత్తపేట ఎల్ పిటి మార్కెట్ నుంచి సమాచార శాఖ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ జరిగింది. బైక్ ర్యాలీని ఐజే యూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగి ప్రారంభించారు.



# గర్జించిన కలం దండోరా



## సమస్యల సుడిగుండంలో చిన్న, మధ్య తరహా పత్రికలు

ఏండ్లు గడిచిన సమస్యలు తీరలే

కొత్త అక్రిడిటేషన్ జారీ లేదు

పెండింగ్ బిల్లులకు మోక్షం లేదు

బుల్లెట్ బైక్ ర్యాలీగా మహా ధర్నాకు

ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్



ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి : జర్నలిస్టుల సమస్యల సాధనకై కలం సైన్యం గర్జించింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యల సాధనకు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దాపురించింది. పాలకులు అనుసరిస్తున్న నిర్లిప్తతపై అక్షర దండోరా మోగించింది. అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, చిన్న మధ్య తరహా పత్రికల పెండింగ్ బిల్లులు, అప్ గ్రేడ్, కొత్త ఎంపానల్ మెంట్ ..మిగతా 2లో

## క్రీడలతో ఆత్మస్థైర్యం

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

కలెక్టర్ ఇలా త్రిపాఠి






నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ..మిగతా 2లో

ప్రతి దశలో రిటర్నింగ్

## అధికారులు కీలకం



చట్టబద్ధమైన కారణాలు లేకుండా నామినేషన్ తిరస్కరించొద్దు

పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

కలెక్టర్ విజయేందిర బోయి 2

## మత్స్య సంపదతో ఆర్థిక పరిపుష్టి

మత్స్యకారులు మత్స్య సంపదపై దృష్టి సారించాలి

కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, అక్షిత ప్రతినిధి : మత్స్యకారులు మత్స్య సంపద పెంపుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం సాయంత్రం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్ గ్రామంలోని చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ ..మిగతా 2లో



టీ పోల్ యాప్‌లో

## అప్డేట్ చేయాలి

సక్రమంగా ఉందో లేదో చూసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, అక్షిత ప్రతినిధి : గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు కావలసిన ధ్రువపత్రాలు అన్ని ఇచ్చారో లేదో సక్రమంగా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం ఉదయం మూడో దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా పెబ్బేరు, శ్రీరంగాపూర్, వీపన గండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామ పంచాయతీ ..మిగతా 2లో

## క్రీడలతో ఆత్మస్థైర్యం



**మొదటి పేజీ తరువాయి...**

మేకల అభినవ్ స్టేడియంలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన దివ్యాంగ క్రీడల పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీలలో దివ్యాంగులు క్రీడా స్ఫూర్తితో ఆడారని కలెక్టర్ అన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక సామర్థ్యాలు పెంపొందించుకోవడంతో పాటు, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. సమాజంలోని అందరితో పాటు, దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని , ఇందుకుగాను విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్య అభివృద్ధి వంటి రంగాలలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడానికి రెవిన్యూ డివిజన్లు,మండలాలలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ప్రత్యేక ప్రజావాణిలో దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.దివ్యాంగుల సంక్షేమం కోసం బ్యాటరీ మోటార్ వెహికల్స్, పింఛన్లను ప్రభుత్వం ఇస్తున్నదని, దివ్యాంగుల ఇతర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. దివ్యాంగులు బాగా చదువుకోవాలని, అన్ని రంగాలలో అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ పి. రమేష్, జిల్లా సంక్షేమ సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిఆర్ డిఓ శేఖర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిఇఓ బిక్షపతి , జిల్లా క్రీడలు, యువజన సేవల అధికారి అక్బర్ అలీ, సిడిపిఓ హరిత తదితరులు ఉన్నారు.


## మత్స్య సంపదతో ఆర్థిక పరిపుష్టి



**మొదటి పేజీ తరువాయి...**

సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్స్యకారులు మత్స్య సంపద వల్ల ఆర్థికంగా బలపడవచ్చు అని అన్నారు. విడుదల చేసిన చేప పిల్లలు, సరైన సైజుకు రాగానే, చేపలను పట్టి విక్రయించి లాభాలు పొందాలని ఆశించారు. ఈ చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఏడి ఫిషరీస్ రాజనర్సయ్య, తాసిల్దార్ ప్రభాకర్, మత్స్యకారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీ పోల్ యాప్‌లో అప్డేట్ చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**

కార్యాలయంలో, శ్రీరంగాపురం మండలం కంబాలపురం గ్రామపంచాయతీ కార్యాలయం, శ్రీరంగాపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలనుసందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు కావలసిన ధ్రువపత్రాలు అన్ని ఇచ్చారో లేదో సక్రమంగా చూసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సర్పంచ్ గాని, వార్డు మెంబర్ గానీ పోటీ చేయు అభ్యర్థికి ప్రతిపాదించే వ్యక్తి ఏ కులం వారైనా అయ్యుండొచ్చని అందులో సందేహం అవసరం లేదని సూచించారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని సూచించారు. అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఫారం 1 ప్రచురణ చేశారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజు నామినేషన్లను స్వీకరించిన అనంతరం సాయంత్రం టీ పోల్ యాప్ లో అప్డేట్ చేయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజర్, మరొకరు లేదా ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని సూచించారు. ఆయా మండలాలు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# గర్జించిన కలం దండోరా





**మొదటి పేజీ తరువాయి...**

తదితర అంశాలపై గొంతెత్తింది. న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వం చిత్తశుద్ధి కొరవడింది. అందుకు నిరసిస్తూ టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ సారథ్యంలో చేపట్టిన మహా ధర్నా గ్రాండ్ సక్సెస్ అయ్యింది. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు బుధవారం చేపట్టిన మహా ధర్నాను పురస్కరించుకొని కొత్తపేట ఎల్ పిటి మార్కెట్ నుంచి సమాచార శాఖ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ జరిగింది. బైక్ ర్యాలీని ఐజే యూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల సాధన కోసం బుధవారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం వద్ద చేపట్టిన మహా ధర్నాను విజయవంతం చేయడానికి గాను ఉదయం కొత్తపేట ఎల్ పిటి మార్కెట్ వద్ద జర్నలిస్ట్ ల బైక్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులను అణగదొక్కడానికి పాలక ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని, వారి ప్రయత్నాలు అడ్డుకునేలా ఈ మహా ధర్నా చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు విధి నిర్వహణలో అనేక ఇబ్బందులు, ఆర్థికపరమైన ఎదుర్కొంటున్న వారి సమస్య ల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంకు పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. రెండు సంవత్సరాల అయినప్పటికీ ప్రభుత్వం నుంచే స్పందన లేకపోవడంతో మహాధర్నా చేపట్టినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు అక్రిడేషన్లు కొత్తవి ఇవ్వటం లేదని, నిబంధనలు... కమిటీలు పేర్లతో కాలయాపన చేస్తున్నారని పొడిగింపులతోనే కాలం నడుస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విధి నిర్వహణలో పలువురు జర్నలిస్టులో రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యి, బలమైన గాయాలకు గురి అవ్వడం, మరణాలు చెందుతున్నారని, వారికి ఉపయోగపడే హెల్త్ కార్డుల పంపిణీ విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన నిర్ణయం ప్రకటించడం లేదని విమర్శించారు. పూర్తిగా జర్నలిజం మీదే జీవనం సాగించే జర్నలిస్టులకు ఇప్పటికీ సొంత గృహాలు లేవని వారిని ఆదుకోవడానికి పక్కా ఇంటి స్థలాలు, గృహాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు ఇవ్వాల్సిన బిల్లులు రెండు సంవత్సరాల నుంచి మంజూరు కావటం లేదని, ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్నాయని ఆ బిల్లులు కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కోటగిరి దైవాదీనం, మక్బూద్, హమ్మద్, చిట్యాల శ్రీనివాసరావు, పేర్ల వెంకటయ్య, కొమ్రరాజు శ్రీనివాస్, సత్య విజయ్, సయ్యద్ పాషా రమేష్ బాబు, సుభాష్ రెడ్డి, వేముల వెంకటేశ్వర్లు యాదగిరి, దస్తయ్య, వేణు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు కీలకం

**చట్టబద్ధమైన కారణాలు లేకుండా నామినేషన్ తిరస్కరించొద్దు**

**పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ**

**కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. నామినేషన్ పత్రాల పరిశీలన, అభ్యర్థిత్వ ఉపసంహరణ , తుది పోటీ అభ్యర్థుల జాబితా సిద్ధం చేసే విధానాలపై బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వెబెక్స్ కాన్ఫరెన్స్ శిక్షణా కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ పత్రాలను పరిశీలించే సందర్భంలో సరియైన, చట్టబద్ధమైన కారణాలు లేకుండా నామినేషన్ పత్రాలను తిరస్కరించరాదని, సరైన కారణం ఉన్నప్పుడే తిరస్కరణ చేపట్టవలసిందని స్పష్టం చేశారు. అభ్యర్థిత్వ ఉపసంహరణ విషయంలో, పోటీ చేస్తున్న అభ్యర్థులు స్వయంగా లేదా వారి రాతపూర్వక అధికారం పొందిన ప్రతినిధుల ద్వారా సమర్పించిన ఉపసంహరణ నోటీసులనే పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఉపసంహరణకు ఏడవ రోజు సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే గడువు ఉంటుందని, ఉపసంహరణ చేసిన తర్వాత తిరిగి ఉపసంహరణ రద్దు చేసుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత, పోటీ చేయు అభ్యర్థుల తుది జాబితాను నమూనా పత్రం-9 ప్రకారం రూపొందించవలసి ఉంటుందని సూచించారు. పోటీ చేసే అభ్యర్థుల పేర్లను తెలుగు వర్ణమాల క్రమంలో నమోదు చేయడం తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధన అని, అందుకోసం రిటర్నింగ్ అధికారుల పుస్తకం లోని సూచనలను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, ఆర్డిఓ నవీన్, ట్రైనీ డిపిఓ నిఖిత,మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆర్థిక స్వావలంబన అవసరం




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం బుధవారం వివికలాంగుల హక్కుల పోరాట సమితి వి హెచ్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విహెచ్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి అహ్మద్ ఖాన్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ, ఎంసిపిఐయు నాయకులు వస్కుల మట్టయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ పోలేపల్లి సురేందర్, పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్, జోజి, సందీప్, దైద వెంకటేశ్వర్లు దినోత్సవం సందర్భంగా వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. విహెచ్పిఎస్ నాయకులు దర్శనం సైదులు, గోవిందయ్యచారి, మల్లయ్య యాదవ్, రాకేష్ యాదవ్ చింతల బాలకృష్ణ నరసింహ ఎస్కే కలీం మదన్ నాయక్ వజ్రగిరి సురేష్ విజయ్ సమీర్ బాబా వల్లపు దాసు శీను రాకేష్ రెడ్డి, హరిబాబు, భద్రారెడ్డి, దారం వేంకన్న, ధనకొండ వెంకన్న



కలిసి మొక్కలు నాటారు. విహెచ్పిఎస్ ఎంఆర్పిఎస్, అంబేద్కర్ సంఘం, ఎంసీపీఐయు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వికలాంగుల సమాజం దుర్భర జీవితం గడుపుతున్నారని వీరికి ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యా, ఆర్థిక, రాజకీయంగా వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించినప్పుడే వీరి సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంస్కరణలు అన్నీ పత్రాల్లో ఉన్నాయి కానీ వాటిని అమలు చేసే పాలకులు లేరన్నారు. వికలాంగులు రాజకీయంగా ఎదిగినప్పుడే రాజకీయ రిజర్వేషన్ కల్పించినప్పుడే ప్రభుత్వ ఉద్యోగాల్లో అధిక ప్రాధాన్య తెచ్చినప్పుడే ఆర్థిక స్థలంబన జరిగినప్పుడే వికలాంగ వికలాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని మాట్లాడారు. అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక సవలమన వికలాంగులకు వారికి అవసరాలకు ఉపయోగపడే0 పరికరాలు నడవడానికి కావలసిన ద్విచక్ర మోటార్ సైకిల్ నడప పిలేని వారికి త్రీ వీలర్ సైకిల్స్, బధిరులకు హియరింగ్ మిషన్స్ ఇవ్వాలన్నారు రాష్ట్ర సీఎం ఎ.రేవంత్రెడ్డి వికలాంగులకు 6 వేల రూపాయలు వృద్ధులు వితంతువులకు 4,000 రూపాయలు పెంచుతానని హామీ ఇచ్చి తుంగలో తొక్కి పాలన జరుపుతూ వికలాంగులను పూర్తిగా విస్మరించారన్నారు. వికలాంగుల పింఛన్ సంక్రాంతి లోపు వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్లు వెంటనే పెంచాలని, వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం, చదువుకున్న వారికి వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులు, రాజకీయంగా ఐదు శాతం రాజకీయ రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో కల్పించాలని కోరారు.

## ఎమ్మెల్యే మందుల సామేలుచే
# సర్పంచ్ అభ్యర్థుల ప్రకటన

**14 గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల జాబితా**

**ప్రజా పాలనచే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**ప్రజా ఆశయాల యుద్ధానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధం**

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు**



**నాగారం అక్షిత న్యూస్:** మండల రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచే విధంగా అధికార కాంగ్రెస్ పార్టీ భారీ రాజకీయ సంకేతం ఇచ్చింది. తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచ్ ల అభ్యర్థుల ఎంపికలను అధికారికంగా ప్రకటించారు. గ్రామాల వారిగా కాంగ్రెస్ పార్టీ బలం, స్థానిక నాయకత్వం, ప్రజా అంచనాలు, గ్రామాల అభివృద్ధి దిశలో చేసిన కృషి వంటి అంశాలు పరిగణనలోకి తీసుకొని ఈ సర్పంచ్ అభ్యర్థుల ఎంపికలు జరిగాయి. అభ్యర్థుల మెడలో మూడు రంగుల జెండాలు కప్పి వారిని ఆప్యాయంగా స్వాగతించి, వారిని ఆశీర్వదించి ఈ ఎన్నికలు ప్రజా ఆశయాల యుద్ధం, అభ్యర్థులు పార్టీ ఖ్యాతిని నిలబెట్టే బాధ్యత వహించాలని సూచించారు. ఎంపికైన సర్పంచ్ అభ్యర్థుల్లో వర్ధమానుకోట ఆకుల బుచ్చిబాబు, నాగారం కన్నెబోయిన వెంకట బిక్షం, ఫణిగిరి ఎర్ర సావిత్రి యాదగిరి, లక్ష్మాపురం గుగులోతు రవీందర్ నాయక్, శాంతినగర్ పొదిల మమత ప్రవీణ్ కుమార్, నరసింహుల గూడెం పోర్ల మమత యుగేందర్, పసునూరు కమటం సునీత శ్రీను, పస్తాల బుక్క శ్రీను, ఈటూరు వంగూరి బిక్షమయ్య (గంగి బిక్షపతి), నాగారం బంగ్లా భయ్యం సుజాత వెంకన్న, డి. కొత్తపల్లి దేవరకొండ పద్మ శ్రీరాములు, మామిడిపల్లి అంబటి శ్రీనివాస్, మాచిరెడ్డిపల్లి వడ్డే వెంకన్న, పేర బోయిన గూడెం గండమల్ల లక్ష్మయ్య లను గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులుగా ప్రకటించారు. మండల రాజకీయ సమీకరణాలు, స్థానిక సామాజిక వర్గాల అభిప్రాయాలు, అభ్యర్థుల గత సేవలు, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన అందిస్తున్న పలు ప్రజాసంక్షేమ పథకాలు అభ్యర్థులకు ఇవన్నీ కలిసి వస్తాయని తెలిపారు. ఎన్నికల వాతావరణం మండల వ్యాప్తంగా వేడెక్కుతున్న వేళ, కాంగ్రెస్ పార్టీ ఈ అభ్యర్థుల ప్రకటనతో తమ బలం నిరూపించి సర్పంచ్ లుగా గెలవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థులుగా ఎంపికైన వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించగల శక్తి సామర్థ్యం ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని, మేమంతా సర్పంచ్ లుగా గెలిస్తే మా యొక్క గ్రామాలను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు నాయకత్వంలో వారి ఆదేశాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పలు ప్రజాసంక్షేమ పథకాలతో గ్రామాలను అగ్ర గ్రామిగా అభివృద్ధి చేస్తామని ఆయా గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు.

## జాతీయ అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా గీతం అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి







**పటాన్చెరు అక్షిత ప్రతినిధి:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ పలు జాతీయ,అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా పాల్గొని,తన నైపుణ్యాలను ఇతరులతో పంచుకుంటున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.భువనేశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఈనెల 1-2 తేదీలలో డేటా ఇంజనీరింగ్,కమ్యూనికేషన్ టెక్నాలజీపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆమె విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు.అందులో ఆమె ఐవోటీ, సెన్సార్ టెక్నాలజీలపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేయడమే గాక,అత్యాధునిక దృక్పథాలు,వాస్తవ ప్రపంచ వినియోగాలను పరిచయం చేసినట్టు పేర్కొన్నారు.ఇది ఆయా ప్రతినిధుల ప్రశంసలను అందుకోవడమే గాక,విశిష్ట అతిథులు కేఐఐటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ గణపతి పాండా, బీసీయూటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఎ.రత్,ఎస్ఓఏ విశ్వవిద్యాలయ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ పి.కె.పాత్ర, ఐఎంఐటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ దేబీప్రసాద్ దాస్ వంటి ప్రముఖులు ఆమెను సత్కరించినట్టు తెలియజేశారు.దీనికి ముందు,ఇండోర్ లోని శ్రీ వైష్ణవి విద్యాపీఠ్ విశ్వవిద్యాలయ సహకారంతో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఏఐయూ)లోని విద్యా, పరిపాలనాభివృద్ధి కేంద్రం (ఏఏడీసీ) నిర్వహించిన అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ)లో కూడా ప్రొఫెసర్ పర్వేకర్ విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. పరిశోధనను సాధికారపరచడం: ప్రభావవంతమైన పరిశోధన అభివృద్ధికి సాధనాలు, సాంకేతికలు అనే ఇతివృత్తంతో ఈ ఎఫ్ డీపీ సాగిందన్నారు. పరిశోధన నీతి,కాపీరైట్ సాధనాలు,ఉత్తమ పద్ధతులపై ప్రభావవంతమైన సెషన్ ను పర్వేకర్ నిర్వహించి,విద్యా పరిశోధనలో సమగ్రత,నాణ్యత యొక్క ప్రాముఖ్యతను వివరించినట్టు తెలియజేశారు.విశ్వవిద్యాలయం తరఫున పలు వేదికలలో ప్రొఫెసర్ పర్వేకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు పలువురు గీతం ఉన్నతాధికారులు హర్షం వెలిబుచ్చారు.

## సదాశివునిపాలెం సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ ఎస్ బలపర్చిన దుబ్బాక చందు యశోద నామినేషన్



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా దుబ్బాక చందు యశోద తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి బుధవారం దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో సదాశినిపాలెం బి.ఆర్.ఎస్ నాయకులు కాల్నేని వెంకటేశ్వరావు,దామోదర్ రెడ్డి, సూర్యప్రకాశ్ రెడ్డి,పర్సా కృష్ణ భద్రం,శివ కృష్ణ ,కాల్నేని శ్రీను,ఆళ్ల రమేష్,వెంకటరామయ్య, సాంబశివరావు,మామిళ్ళ వెంకటేశ్వరావు,సుజాత, కృష్ణవేణి బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా రోడ్డు పనులు చేపట్టాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** నిర్మల్ పట్టణంలో చేపట్టిన రోడ్ల మరమ్మత్తుల పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్, అంబేద్కర్ చౌక్ సమీపంలో కొనసాగుతున్న రోడ్డు మరమ్మత్తుల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పట్టణంలో గతవర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులను సకాలంలో గా పూర్తి చేయాలనిఅన్నారు. గుంతల రోడ్ల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్లను సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని వివరించారు. మరమ్మత్తుల పనులన్నింటినీ నాణ్యవంతంగా చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు పనులను పర్యవేక్షించాలని సూచించారు. వర్షాకాలం రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పనులు చేపట్టాలని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ నుంచి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లే మార్గంలో ఫుట్ పాత్‌కు మరమ్మత్తులు చేయాలని తెలిపారు. పట్టణంలో నిరంతరం మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటాలని సూచించారు. ఆటో స్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు కలెక్టర్ హామీ ఇచ్చారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవలి నిర్మాణం పూర్తయిన మినీ ట్యాంక్ బండ్ పార్కును పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, టౌన్ ప్లానింగ్ అధికారి హరిభవన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ్ మహాసభ సెక్రటరీ మహేందర్ యాదవ్ నివాసంలో అల్పాహారవిందు..

**పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్..**

**సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బోయిన్ పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** అఖిల భారత యాదవ్ మహాసభ నేషనల్ సెక్రటరీ మహేందర్ యాదవ్  ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్. అల్పాహార విందు కార్యక్రమానికి వచ్చిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, బోయిన్ పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ లతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల సమస్యలు పరిష్కారానికి నోచుకొనేలా అసెంబ్లీలో చర్చించాలని కోరారు. యాదవ్, బీసీ యువత ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లోకి రావాలని కోరారు. అనంతరం కరీంనగర్ జిల్లా యాదవ్, బీసీ సంఘాల నాయకులు పాల్గొని నవీన్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దొంతి బోయిన శ్రీనివాస్ యాదవ్, బీసీ నాయకులు అందెల కుమార్ యాదవ్, యాదవ్, బీసీ సంఘాల నాయకులు, మహేందర్ యాదవ గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బంధాలు లేవ్.. బంధుత్వాలు లేవ్.!

**బరిలోకి దిగడమే లక్ష్యం**

**గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల వేడి**

**ముగిసిన ఉపసంహరణ గడువు**

**రాజీ ప్రయత్నాలు ముమ్మరం**

**కొన్నిచోట్ల నయానో బయానో ఒప్పుకోళ్లు**

**మరికొన్నిచోట్ల బుజ్జగింపులు చేసినా బరిలోకి పోటీదారులు**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో పోటీకి దిగిన అభ్యర్థులు ప్రత్యర్థులను 'రాజీ' చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్నిచోట్ల బంధాలు బంధుత్వాలను సైతం పక్కన పెడుతున్నారు... రాజకీయంగా ప్రత్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు. వీరిలో అన్నాదమ్ములు, అక్కా చెల్లెళ్లు, తోటి కోడళ్లు, వదిన మరదలు, బావ బావమరిది. దాయాదుల పిల్లలు ఉంటున్నారు. మరికొన్నిచోట్ల పార్టీల నేతలు జోక్యం చేసుకొని పంచాయతీ ఎన్నికల్లో పోటీకి దిగిన ప్రత్యర్థులను రాజీ చేసే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల కోసం నామినేషన్ల పర్వం ముగిసిపోయింది ముగిసింది ఈ క్రమంలో ఎన్నికల బరిలో నిలిచిన ప్రత్యర్థులు రాజీ చేసుకోవడానికి ముమ్మరం చేశారు.కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, వామప క్షాలు ఎవరికి బలం ఉన్నచోట వారు పోటీకి దిగిన ఇతరులను ఉపసంహరించుకునే విధంగా రాజీ ప్రయత్నాలు జోరుగా సాగిస్తు న్నారు. చాలాచోట్ల గ్రామాల్లో వారు సభ్యులకు పెద్దగా పోటీ లేనప్పటికీ, సర్పంచులకు మాత్రం బహుముఖ పోరు తప్పించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. బలం ఎక్కువగా ఉన్నచోట సర్పంచు పదవులను తాము తీసుకొని, ఇతర పార్టీలకు ఉపసర్పంచ్, వార్డు సభ్యుల పదవులను ఇవ్వడానికి, లేదంటే ' నయానో బయానో" ఒప్పించేందుకు ఆయా పార్టీల నేతలు రెండు రోజుల్లో నుండి ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. ఈసారి తమకు వదిలేస్తే వచ్చే ఎంపీటీసీ, సింగిల్ విండో ఎన్నికల్లో మీకు మద్దతిస్తామంటూ ప్రతిపాదనలు తెస్తూ రాజీ కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఏకగ్రీవం కోసం చాలాచోట్ల ప్రయత్నాలు చేస్తూ ఎన్నికల ఖర్చు" తప్పించుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

**బంధువులు, అన్నాదమ్ముళ్ల మధ్య పోరు**

వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ పదవికి అన్నదమ్ముల భార్యలు కొత్త వెంకటేశం భార్య కొత్త వెంకటమ్మ, కొత్త రామచందర్ భార్య కొత్త గౌతమి పోటీకి దిగారు, వెంకటమ్మ ను అధికార పార్టీ కాంగ్రెస్ బలపరచగా బిజెపి మద్దతు ప్రకటించింది.ఒకే ఇంటికి చెందిన ఇద్దరు అన్నాదమ్ములు సర్పంచ్ పీఠం కోసం పోటీ పడ్డారు.

## దివ్యాంగులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత

**అదనపు కలెక్టర్ సంధ్యారాణి**




**వరంగల్, అక్షిత బ్యూరో:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా బుధవారం  కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ లోని ఎన్నారై ఆడిటోరియం లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి  బి రాజమణి  అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా  నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దివ్యాంగులు అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని, చాలా ప్రతిభావంతులని తెలిపారు.

వరంగల్ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులు అందరూ సంఘాలుగా ఏర్పాటు అవ్వాలని కోరారు.ప్రతి సంఘంలో ఐదుగురు నుండి 15 మంది వరకు ఆ సంఘంలో సభ్యులుగా ఉంటారు. సంఘంలో చేరిన దివ్యాంగ సభ్యులకు మాత్రమే డిఆర్డిఏ తరఫున ఒక్కొక్క సంఘానికి 20 లక్షల దాకా బ్యాంకు నుండి లోన్లు ఇప్పటించడం జరుగుతుందని తెలియజేశారు.

కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు,డీఈవో రంగయ్య నాయుడు డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సాత్విక లీడ్ బ్యాంకు మేనేజర్ హవేలీ రాజుగారు, డివైఎస్ఓ, అనిల్ కుమార్ పిడి మెప్మా రేణుక ఇతర జిల్లా అధికారులు సిబ్బంది, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, డి ఆర్ డి ఏ సిబ్బంది, జిల్లా దివ్యాంగుల కమిటీ మెంబర్లు,  తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్‌నందు ఉచిత వైద్య శిబిరం

**ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష**





**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** మండల కేంద్రంలో గల భవిత సాహితీ విద్య వనరుల కేంద్రం నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సమక్షంలో, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రామన్నపేట డాక్టర్లు వరుణ్ రెడ్డి, ఉదయ్ లు కలిసి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా  ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష హాజరై మాట్లాడుతూ ఈ కేంద్రం నందు ఉన్న వారందరికీ ఇక్కడ అందించే సేవలు మరువలేనివి, మనం ఎంత చేసిన తక్కువనే అన్నారు. ఎంతో మందికి సేవా చేయాలనే నిండు మనస్సు తో ఎన్నో సేవలు చేస్తున్నారని కొనియాడారు. ఇక్కడ ఉండే దివ్యాంగ వికలాంగుల పట్ల అసభ్యకరంగా, చులకన భావంతో ఉండకూడదని, వారిలో ఎన్నో నైపుణ్యాలు దాగి ఉన్నాయని, వాటికి బయటికి తియలన్నారు. ఈ వైద్య శిబిరం నందు మొత్తం 20 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పండ్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రాల జిల్లా ఇన్చార్జి లింగా రెడ్డి, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, రిసోర్స్ పర్సన్ జంగమ్మ, ఫిజియథెరపిస్ట్ శ్వేత, షఫీ, వైద్య సిబ్బంది సిస్టర్స్ బూపాల, సబిత, హనుమాన్ ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు రేవతి, కవిత, బి.రేవతి, మమత, షమీమ్, పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# పిల్లల ఆరోగ్యంపై అవగాహన సదస్సు

### పిల్లల ఆరోగ్యం పై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ కేవి కృష్ణారావు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం టేకులపల్లి గురుకుల పాఠశాలలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లల ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించారు.సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ అధ్యక్షతన పిల్లల ఆరోగ్యం పై అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కేవి కృష్ణారావు పాల్గొని ప్రసంగించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే 5 సుత్రాలు పాటించాలని అన్నారు. ఈ 5 సుత్రాలు సమతుల్య ఆహారం ప్రశాంతమైన నిద్ర శారీరక శ్రమ పరిశు భ్రత వినోదం అని అయన పేర్కొన్నారు. సమతుల్య ఆహారం అంటే విటమిన్లు మినరల్స్ పీచు పదార్థాలు పిండి పదార్థాలు మాంసం కృతులు కొవ్వు పదార్థాలు సమపాళ్ళలో ఉండాలన్నారు. పిల్లల ఎదుగుదలకు మూడు రకాల ఎలిమెంట్స్ అవసరం అని ఆయన తెలిపారు.ఐరన్ క్యాల్షియం జింకు యాపిల్ గాని బెల్లం గాని ఖర్జూర పండ్లు పాలకూర మటన్ బీట్రూట్ మునగాకు కిస్ మిస్ లు లాంటివి తీసుకుంటే ఐరన్ వస్తుంది అయన అన్నారు. నువ్వులు తమలపాకులు రాగిజావ లాంటివి తీసుకుంటే క్యాల్షియం లభిస్తుంది అయన పేర్కొన్నారు. బూడిద గుమ్మడికాయ గింజలు సన్నవర్ గింజలు పల్లీలు తినడం వల్ల జింకు వస్తదని ఆయన తెలిపారు. ఇటువంటి పదార్థాలు తీసుకోవడం వల్ల చాలా వరకు జబ్బులు రాకుండా ఉంటాయని అయన అన్నారు.పిల్లలకు రాగి జావను మజ్జిగలో గానీ బెల్లంలో వేసి తాపించాలని తెలిపారు.నువ్వులు బెల్లం ఉండలు కలిపి తింటే ఐరన్ ఐరన్ క్యాల్షియం వస్తాయన్నారు. ప్రశాంతమైన నిద్ర అంటే పిల్లలు 6 నుంచి ఎనిమిది గంటలు విధిగా నిద్ర పోవాలి అని అయన తెలిపారు. దీనివలన బాడీ అంతా రిపేర్ అయి రోగ నిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా ఉండటానికి దోహదపడుతుంది వివరించారు. శారీరక శ్రమ అంటే పిల్లలు ఉదయం పూట ప్రతిరోజు ఎండలో ఒక గంట సమయాన్ని కేటాయించి వాకింగ్ రన్నింగ్ సైక్లింగ్ యోగ లాంటి వ్యాయామలు చేయాలన్నారు. దీనివలన శరీరం రిలీఫ్ అయ్యి హ్యాపీ హార్మోన్స్ విడుదల అయి మానసికమైన ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. విటమిన్ డి వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా ఉండటానికి దోహద పడుతుంది చెప్పారు. పరిశు భ్రత లో వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత లు ఉంటాయన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత అంటే శరీరానికి శుభ్రంగా ఉంచుకోవడం గోర్లు కత్తిరించుకోవడం ఎప్పటికప్పుడు చేతులను హ్యాండ్ వాష్ తో శుభ్రంగా కడుక్కోవడం వల్ల చాలా రకాల జబ్బులు రాకుండా చూసుకోవచ్చు అని వివరించారు. పరిసరాల పరిశుభ్రత లో ఇంటి చుట్టుపక్కల పిచ్చి మొక్కలు వేస్ట్ నీరు నిలవ లేకుండా చేయడం వల్ల దోమలు ఉండవు.దాని వలన మలేరియా బోదకాలు డెంగు లాంటి జబ్బులు రాకుండా ఉంటాయి తెలియజేశారు. వినోదం అంటే పిల్లలను సంతోషం పరిచే సినిమాలు టీవీలలో కార్యక్రమాలు గాని కామెడీ దృశ్యాలు పిల్లలు చూడటం వల్ల ఆహ్లాదము సంతోషం కలిగి మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు అని ఆయన అన్నారు. దీంట్లో భాగంగా పిల్లలను అప్పుడప్పుడు పార్కు మరియు టూర్లకు తీసుకుని పోవడం వలన వాళ్ల మానసిక ఆరోగ్యం మెరుగు అవుతుంది. అలాగే డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలి ఆయన హెచ్చరించారు. హాస్టల్లో ఉన్న పిల్లలకు ఎక్కువ శాతం ఎలర్జీ వస్తది కావున గజ్జి తామర రాకుండా ఉండాలంటే తడి దుస్తులు ధరించకూడదు.పొడి దుస్తులు ధరించాలి అని తెలిపారు. ఒకవేళ వ్యాధులు వస్తే వెంటనే చర్మవ్యాధుల డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం సునీత వైస్ ప్రిన్సిపాల్ ఏ రీనాధారిదేవి జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ డి స్వప్నలత కే శైలజ దొడ్డ శ్రీనివాస్ రెడ్డి టీచింగ్ స్టాఫ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా..

### అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడుత

### గ్రామాన్ని జిల్లాలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తా..

### మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష'

### నీర్నెముల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి





**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** మండలంలోని నీర్నెముల గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లప్పుడు అండగా ఉ%శీ%డి సేవ చేస్తానని అన్నారు. ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన ఉందని ఒక్క అవకాశం ఇస్తే నీర్నెముల గ్రామ రూపురేఖలు మారుస్తానని నీర్నెముల గ్రామ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నీర్నెముల గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మీ ఇంటి పెద్ద కొడుకుగా వచ్చాను.. నన్ను ఆశీర్వదించి ఓటేయండి.. మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష' అన్నారు. సర్పంచ్ గా జనరల్ కావడంతో తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు. పెద్దలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాల నుండి జర్నలిస్ట్ గా పనిచేస్తు ప్రజలకు ప్రభుత్వానికి వారథిగా పనిచేస్తు గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకనం కట్టుకున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తాను పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల అప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు ఓట్ల కోసం వస్తుంటారని. అభ్యర్థి ఏ పార్టీ వాడో ప్రజలు తెలుసుకుని ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేవని. ఈ విషయం గ్రామస్తుల అందరికీ తెలుసునని ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల బధిర విద్యార్థులకు ఆటలపోటీల విజేతలకు బహుమతులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వ జూనియర్ కళాశాల అనుబంధ బధిర జూనియర్ కళాశాలలో బుధవారం ప్రపంచ దివ్యాంగులదినోత్సవం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బధిర విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఆటలపోటీల విజేతలకు తెలంగాణ స్పెషల్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ కోటయ్య బహుమతులు స్పాన్సర్ చేసి అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణ, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడో కొబ్బరి చెట్లు ఎండిపోతే ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజల దిష్టి తగిలింది అనడం క్షమించరాని నేరం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి తెలంగాణలో అడుగు పెట్టాలి పవన్ కళ్యాణ్ నీకు జీవితాన్ని ఇచ్చింది తెలంగాణ ప్రజలు మీ అన్నని మెగాస్టార్ చేసింది కూడా తెలంగాణ ప్రజలు అవి మర్చిపోయి ఈరోజు నెత్తికి కండ్లు వచ్చి అహంకారపూరితమైన మాటలు మాట్లాడుతున్నావు గద్దర్ అన్న పాటతో ఇంప్రెషన్ అయినా అని చెప్పిన నీవు తర్వాత బిజెపి తీర్థం పుచ్చుకొని బిజెపి ఆడిన ఆటలో నువ్వు ఒక పావుగా తయారై ఇటు తెలుగు ప్రజలకు కంట్లో నలుసుగా తయారయ్యావు నీవు అనుకుంటున్నవు డిప్యూటీ సీఎం అయినా అని కానీ అది ప్రజలు మార్పుకోరి నీకు ఇచ్చారు దాన్ని వమ్ము చేస్తే ఏప్పటికైనా నీకు శంకరగిరి మాన్యాలు తప్పవు ఖబర్దార్ పవన్ కళ్యాణ్ ఈ వాక్యాలను దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ముక్తకంఠంతో ఖండిస్తుందన్నారు.

# ఖమ్మం నగరం 19 డివిజన్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ చామకూరి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం 19వ డివిజన్ లో ఐదుగురు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ చేతుల మీదుగా ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య సీతాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు చోటు

### బయో మైనింగ్ ఏజెన్సీ సమీక్ష సమావేశం

### నల్గొండ మున్సిపాలిటీ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్





**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** నల్గొండ మున్సిపాలిటీ నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఈ రోజు బయో మైనింగ్ ఏజెన్సీతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బయో మైనింగ్ సైట్లను సందర్శించి, పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. లెగసీ వ్యర్థాన్ని వేగంగా తొలగించేందుకు అవసరమైన యంత్రాల సంస్థాపన మరియు ఇతర అనుబంధ పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని కమిషనర్ ఏజెన్సీకి ఆదేశించారు. నల్గొండ పట్టణంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిశుభ్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్లు అశోక్, కార్తిక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు గద్దం శ్రీనివాస్ మరియు ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు. అధికారులు కమిషనర్ తో కలిసి ప్రస్తుత పనుల ప్రగతిని సమీక్షించి, అవసరమైన సూచనలు పొందారు.

## ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ కొత్త పాలకవర్గ సభ్యుల్ని ప్రమాణ స్వీకారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు.యూనియన్ పెద్దలు గౌరవ సలహాదారులు నరేంద్ర గౌరవ సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులు వెంపటి ఉపేంద్ర కొత్త పాలకవర్గాలను సభ్యుల్ని ప్రమాణ స్వీకారం చేయించారు.ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు ప్రెసిడెంట్ కిషన్ ఉపాధ్యక్షులు పాషా ట్రెజరర్ గా సైదులు సెక్రటరీగా షేక్ జానీ ఉపాధ్యక్షులు 1 గిరి ఉపాధ్యక్షులు టు భద్రం ట్రెజరర్ 2 రామ్మూర్తి జాయింట్ సెక్రెటరీ నామాల నరసింహారావు జాయింట్ సెక్రెటరీ 2 హనుమంతు ఈసీ మెంబర్స్ వడ్లకొండ శీను, శ్రీకాంత్ వెంకటేష్ అంజి ఫయాజ్ దిలీప్ హలీం ప్రమాణ స్వీకారం చేశారు నూతన ప్రెసిడెంట్ కిషన్ గ్రూప్ అభివృద్ధి కోసం గ్రూపులో ఉన్న సభ్యులకి ఏ సమస్య వచ్చినా ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగినది గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు భారీ ఎత్తున హాజరు కావడం జరిగినది ప్రమాణస్వీకారం అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు.

# ఐక్యతతోనే సమస్యల సాధన

### ఆర్మూర్‌లో విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రథమ కార్యవర్గ సమావేశం



**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి :** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనం లో ప్రథమ కార్యవర్గ సమావేశం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా రాష్ట్ర స్థాయి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ప్రత్యేక అతిథులుగా హాజరై కార్యక్రమానికి మరింత విశిష్టతను తీసుకువచ్చారు. సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథులు ఆర్మూర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పండరినాథ్, జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి గంగా కిషన్, రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సమావేశ ఆరంభంలో అకాల మరణం పొందిన విశ్రాంత ఉద్యోగుల ఆత్మశాంతి కై రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం యూనిట్ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ కార్యదర్శి నివేదికను, నవజీవన్ ఆర్థిక నివేదికను చదివి వినిపించగా, సభ్యుల ఏకగ్రీవ ఆమోదం పొందాయి.జిల్లా ఎన్నికల అనంతరం తొలిసారిగా హాజరైన జిల్లా అధ్యక్షులు పండరినాథ్, ప్రధాన కార్యదర్శి గంగా కిషన్, ఆర్థిక కార్యదర్శి రవీందర్, అసోసియేట్ అధ్యక్షులు స్వామి దాస్, జిల్లా కార్యదర్శి కరుణాసాగర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ పుష్పాకర్ రావు, మాజీ ప్రధాన కార్యదర్శి భోజాగౌడ్ లను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు అవసరమైన సేవలు అందించడంలో ఆర్మూర్ యూనిట్ ఎల్లప్పుడూ ముందుంటోంది. ప్రతి నెలా ఐ క్యాంపులు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు, పెన్షన్ సమస్యల పరిష్కారం, జీవన ప్రమాణ పత్రాలను ఆఫీసులోనే సులభంగా అందుబాటులో ఉంచడం, జన్మదినోత్సవాల నిర్వహణ వంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అని అన్నారు. ముఖ్య అతిథుల అభిప్రాయాలు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంఘం చిరస్థాయిగా నిలవాలంటే సభ్యుల మధ్య ఐకమత్యం అత్యంత అవసరం. ఐక్యత ఉంటే ఏ సమస్యనైనా సులభంగా అధిగమించగలం అన్నారు. జిల్లా అధ్యక్షులు పండరినాథ్ మాట్లాడుతూ జిల్లాలో జరిగిన పోటీ ఎన్నికల్లో మా ప్యానల్‌కు భారీ మెజార్టీతో మద్దతు ఇచ్చిన సభ్యులందరికీ కృతజ్ఞతలు. పెన్షనర్లకు రావలసిన ఒక శాతం చెల్లింపుతో ఇహెచ్ఎస్ అమలు, అలాగే ఐదు విడుదల కాని డిఏ.లు విడుదల చేయడానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి భోజాగౌడ్, కార్యవర్గ సభ్యులు గంగారెడ్డి, కోటేశ్వర్, గంగాధర్, సుధాకర్, ఎం.సి.ఓబన్న, జింధం నరహరి, దశరథ్, భూమన్న, ముత్తన్న, సుదర్శన్, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి ఆత్మహుతితో ప్రజ్వలించిన తెలంగాణ

### రాష్ట్రం సాకారం అయినా కానరాని ఫలితాలు

### పాలకుల విధానాలే తెలంగాణ వినాశానికి కారణాలు

### తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** మలిదశ తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత చారి ఆత్మహుతితో తెలంగాణ ఉద్యమం ప్రజ్వరించిన ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం కల సాకారం చెందిందని పాలకులు విస్తరిస్తున్న విధానాలే మన తెలంగాణ వినాశానికి కారణాలు అవుతున్నాయని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం అమరవీరుల స్థూపం దగ్గర ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి మల్శి దశల త్యాగాలు బలిదానాల కారణంగానే మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తొలుత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ద్రోహులకు అందలం దక్కిందని తెలంగాణ ఉద్యమకారులకు తప్పనిసరిగా న్యాయం చేస్తానని ప్రకటించిన సీ ఎం రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలు గడిచిపోతున్న దానిపై ఎలాంటి కార్యాచరణ ప్రకటించకపోవడం విచారకరన్నారు. శ్రీకాంతాచారి వంటి ఎందరో తెలంగాణ ఉద్యమకారుల కృషి ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ఇతర రాష్ట్రాలలో ఆయా రాష్ట్రాల సాధనకు పాటుపడ్డ వారిని వారు సన్మానించుకుని తగిన ప్రాతినిధ్యం కల్పించారని పేర్కొన్నారు.మన పాలకులు మాత్రం అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా లేనప్పుడు మరో విధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కృషి చేస్తుందని ఆ దిశగా నిర్మాణాత్మక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు పోతుందన్నారు. ఉద్యమకారులు అంతా సంఘటితంగా మరోసారి పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ఉద్యమకారులతోపాటు త్యాగాలు బలిదానాలు చేసిన కుటుంబాల సభ్యులు ఇందుకు సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ జంపాని అంజయ్య ఆఫ్జల్ తునికిపాటి చారి కుక్క సత్యం వడిత్యా రాజేష్ నాయక్ ఉల్లోజు వెంకన్న బొలికొండ పాపయ్య కుర్రి ముత్తయ్య ఎల్ రామస్వామి సీతమ్మ రామాంజనేయులు మీగడ రామారావు కాలింగ్ గురవయ్య కూరపాటి కృష్ణమూర్తి భువనగిరి నరసింహారావు కట్టేగోల వెంకటేశ్వర్లు తెలగమళ్ళ గోవిందు అంబల రామారావు మందడి వెంకటేశ్వర్లు బోయిన రామనాథం పందిటి వెంకటేశ్వర్లు ఉల్లంగి పద్మ కలకోట అరుణ వడ్డేబోయిన వెంకటేశ్వర్లు కారింగుల లక్ష్మీ కెక్కెర్ల శ్రీనివాస్ రావు కళాకారులు పమ్మి రవి పాగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మేక్ దెమ్ షైన్ ప్రచారం గ్రామీణ పిల్లల సాధికారత, రైతు సముదాయాల బలోపేతం కోసం..

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి:** జీవవిజ్ఞాన రంగాల్లో (వ్యవసాయం మరియు ఆరోగ్య సంరక్షణ) విశ్వవ్యాప్తమైన గుర్తింపు కలిగిన సంస్థ బేయర్ తన నూతన సామాజిక కార్యక్రమం "నాటివో మేక్ దెమ్ షైన్ ప్రారంభించినట్టు ప్రకటించింది. భారతదేశంలోని రైతు కుటుంబాల్లోని పిల్లలకు అభ్యాసన మార్గాలను అందించాలనే ధ్యేయంతో ఈ సామాజిక ప్రభావ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ప్రతి పిల్లవాడు ఎక్కడ జన్మించినా, తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగే అవకాశం పొందాలి అనే విశ్వాసం మీద ఈ కార్యక్రమం ఆధారపడి ఉంది. ఆసక్తిని రగిలించే, అనుభవాత్మకమైన చదువు ద్వారా గ్రామీణ యువతలో ఆత్మవిశ్వాసం, కుతూహలం, నైపుణ్యాలను పెంపొందించడం దీని లక్ష్యం.

గత 15 ఏళ్లుగా, బేయర్ యొక్క ప్రముఖ శిలీంద్రనాశిని బ్రాండ్ నాటివో' నాణ్యమైన నమ్మకమైన, రాజీలేని పంట రక్షణను అందించడం ద్వారా భారత రైతుల విశ్వాసాన్ని గెలుచుకుంది. వేలాది పొలాల్లో ధాన్యం ప్రకాశించటానికి సహాయపడటం ద్వారా భారతదేశ రైతుల నమ్మకాన్ని సంపాదించుకుంది. ఈ చొరవతో, నాటివో తన ఉద్దేశ్యాన్ని పంటలకు మించి విస్తరించింది మెరిసే పంటల నుండి మెరిసే భవిష్యత్తుల దిశగా.



రైతుల పట్ల గల గౌరవం మరియు వాళ్ల సమాజ అభ్యున్నతికి కట్టుబడిన ఉన్నతమైన నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. ప్రతి నాటివో ప్యాక్ కొనుగోలు చేసినప్పుడు, దాని ద్వారా లభించే కొంత భాగం గ్రామీణ పిల్లల విద్యా అభివృద్ధి మరియు స్వావలంబన కోసం వినియోగించబడుతుంది.

డిజిటల్ పరిణామం వ్యవసాయ రంగాన్ని వేగంగా మలుస్తున్న ఈ కాలంలో, భారత గ్రామీణ యువత ప్రతిభావంతులుగా, నేర్చుకోవడానికి ఆసక్తిగలవారుగా ఉన్నప్పటికీ, విస్తృతమైన నేర్చుకునే అవకాశాల లోపం ఉంది. 'మేక్ దెమ్ షైన్' ఈ లోటును పూడ్చుతూ విద్య, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన మరియు నాయకత్వాన్ని పెంచే అనుభవ అవకాశాలను కల్పిస్తుంది తద్వారా యువత పెద్ద కలలు కనడానికి, దృఢంగా ఎదగడానికి ప్రేరణ పొందుతుంది. ఈ కార్యక్రమం ప్రోటోవిలేజ్లో ఇంటిగ్రేటర్ ఫౌండేషన్తో కలసి అమలవుతుంది. గ్రామీణ సమాజాల్లో స్వావలంబనను ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తున్న ఈ సంస్థతో భాగస్వామ్యంలో రెండు వారాల పాటు జరిగే క్రమబద్ధమైన కార్యక్రమము రూపొందించబడింది. మొట్టమొదటి దశలో 100 మంది గ్రామీణ పిల్లలతో కూడిన మొదటి బ్యాచ్, నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడానికి రూపొందించబడింది. పాఠ్యాంశాలు పిల్లలను లోపలి నుండి బలోపేతం చేయడంపై దృష్టి పెడతాయి మొదట అనుసంధానించబడిన అభ్యాసాలు, యోగా ద్వారా భావోద్వేగ సమతుల్యత, స్వీయ అవగాహన, కరుణను నిర్మించడం, ఆపై వ్యవసాయం, జీవావరణ శాస్త్రం మరియు వ్యవస్థాపకత వంటి నిజమైన సమాజ సందర్భాలలో ఆచరణాత్మక స్టీమ్ అభ్యాసంతో వారి ఉత్సుకతను విస్తరించడం చివరగా, స్కేట్బోర్డింగ్ వంటి క్రీడల ద్వారా నాయకత్వం మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించబడతాయి, పట్టుదల, సృజనాత్మకత , స్వీయ వ్యక్తీకరణను ప్రోత్సహిస్తాయి. ఈ కార్యక్రమం విద్యా ప్రతిభ దాటి వ్యక్తిత్వ వికాసం వైపు దృష్టి సారిస్తుంది ప్రత్యక్ష అనుభవం ద్వారా పిల్లలలోని అంతర్గత సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు ప్రయత్నిస్తుంది. ఉత్తమంగా రాణించిన విద్యార్థులను ప్రోటోవిలేజ్ వార్షిక ప్రదర్శనలో సత్కరించనున్నారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బలమైన పునాదిని కలిగిన నాటివో, వరి రైతుల మధ్య దీర్ఘకాలిక బంధాన్ని నిర్మించుకుంది. 'మేక్ దెమ్ షైన్' ద్వారా రైతులు తమ సమాజ భవిష్యత్తులో పెట్టుబడి పెట్టే అర్థవంతమైన మార్గం పొందుతున్నారు. ప్రతి కొనుగోలు ఒక నూతన అభ్యాసన ప్రయాణాన్ని ప్రోత్సహిస్తుంది.

MAKE THEM SHINE
NATIVO

# కిష్టారంలో అధిక వేగంతో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు మృతి మరో ఇద్దరికి గాయాలు

### మృత దేహాలను సందర్శించిన ఎమ్మెల్యేలు మట్టా,జారే

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో రాష్ట్రీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో 12 సంవత్సరాల బాలుడు కూడా ఉన్నాడు. మరో ఇద్దరికి తీవ్రమైన గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు. బుధవారం రోజు తెల్లవారుజామున టీజీ 04 4744 టాటా అల్ట్రోజ్ కారులో వి ఎం బంజర్ నుండి సత్తుపల్లి వెళుతూ కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ను బలంగా ఢీకొట్టిన సంఘటనలో కారు బోల్తా పడి నుజ్జు నుజ్జు అయ్యింది. కారులో ప్రయాణిస్తున్న కొత్త కొమ్మేపల్లి కాలనీకి చెందిన సిద్దేశి జాయ్ (22)తండ్రి శ్రీనివాస రావు ఇంటర్మీడియట్ విద్యార్థి, మర్సకట్ల శశి వర్ధన్(12) తండ్రి రాజబాబు లు చంద్రుగొండ మండలం అహమద్ నగర్ కు చెందిన సయ్యద్ సాజిద్(24) తండ్రి అజ్గర్ ఘటనా స్థలంలో నే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు అన్నపురెడ్డిపల్లి కి చెందిన తలారి అజయ్ చంద్రుగొండ మండలం మహబూబ్ నగర్ కు చెందిన షేక్ ఇమ్రాన్ లు తీవ్రంగా గాయపడ్డారు. అధిక వేగంతో నడపడం,నిద్ర మత్తులో ప్రమాదం జరిగింది అని సంఘటనా స్థలంలో ప్రత్యక్షంగా చూసిన గ్రామస్తులు చెబుతున్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స




నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఆదేశాలతో సంఘటనా స్థలానికి హుటాహుటిన సిబ్బందితో చేరుకున్న సత్తుపల్లి ఇన్స్పెక్టర్ టి. శ్రీహరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుల కుటుబ సభ్యుల రోదనలతో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం శోకసంద్రంలో మునిగిపోయింది. ప్రమాదం వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రులు తుమ్మల, పొంగులేటి ప్రమాదం జరిగిన తీరును ఫోన్ ద్వారా వివరాలు తెలుసుకుని మృతులకు సంతాపం తెలియజేసి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మృతదేహాలను సందర్శించి సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రక్తదానం ప్రాణదానం

### జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ధర్మాపూర్ జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంసిసి ఎనిమిదవ బెటాలియన్ శిక్షణ శిబిరంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా కమాండింగ్ ఆఫీసర్ కర్ణల్ సింగ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ లయన్ నటరాజ్ హాజరయ్యారు. కమాండింగ్ కర్ణల్ ఎస్కే సింగ్ మాట్లాడుతూ శిక్షణతో పాటు సమాజ సేవ పట్ల అవగాహన కలిగి ఉండాలని గుర్తు చేశారు. ఈ క్యాంపులో నేర్చుకున్న విషయాలు జీవితంలో ఎంతో గాను తోడ్పడతాయని గుర్తు చేశారు. పిల్లలను ఉద్దేశించి చైర్మన్ నటరాజ్ మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ శిబిరంలో ప్రతి విద్యార్థి సమాజం పట్ల పెద్దల పట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు. రక్తదాన శిబిరంలో ప్రతి విద్యార్థి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల విద్యార్థి ఉత్సాహంగా ఉంటారని గుర్తు చేశారు. లెఫ్టినెంట్ కర్ణల్ మార్పుల, సుబేదార్ మేజర్ కుల్దేర్ సింగ్, సంజీవ్ కుమార్ యూత్ కోఆర్డినేటర్ రాజేశ్వరి. శిరీష, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు.పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి గరీబోళ్లకు అండగా...

### రూ.2 లక్షల 50 వేల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు అక్షిత ప్రతినిధి:** ముఖ్యమంత్రి సహాయనిధి గరీబోళ్లకు అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ కు చెందిన సుశీల్ కుమార్ శర్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు ద్వారా ఎల్ఓసి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 2 లక్షల 50 వేల ఎల్ఓసిని ఎమ్మెల్యే బుధవారం పటాన్చెరులోని తన కార్యాలయంలో సుశీల శర్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,సీనియర్ నాయకులు పాండు,తదితరులు పాల్గొన్నారు.

# తుపాన్ కారణంగా జరిగిన నష్టానికి కేంద్రం తక్షణ సహాయం అందించాలి

## వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం

## వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ నగరంలో అక్టోబర్‌లో మ్నొంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు, తుఫాను వల్ల కలిగిన భారీ నష్టంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో జీరో అవర్‌లో గళమెత్తారు . గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురవడంతో శివనగర్, ఎన్ఎన్‌నగర్, డీకేనగర్ సహా 45 కాలనీలు తీవ్రంగా మునిగిపోయాయని ఎంపీ వివరించారు.

పోతన రోడ్, భద్రకాళి%-%పాలిటెక్నిక్ రోడ్, ములుగు రోడ్, బొండివాగు, పోచమ్మమైదాన్ 80 అడుగుల రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలతో నిండిపోయాయని, కొన్నిచోట్ల రహదారులు నదులుగా మారాయని. ఆ సమయంలో ఒక గర్భిణిని ట్రాక్టర్‌లో తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

భారీ వర్షాల సమయంలో 1,200 మందిని 12 రిలీఫ్ క్యాంపులకు తరలించాల్సి వచ్చిందని ఎంపీ వెల్లడించారు. అమృత్%-%స్మార్ట్ సిటీల కింద చేపట్టిన డ్రైనేజీ పనులు 66% మాత్రమే పూర్తికావడంతో ఈ దుర్ఘటన మరింత పెరిగిందన్నారు. ఇది పూర్తిగా ప్రణాళికా వైఫల్యం అని వ్యాఖ్యానించారు.

అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు మార్చి 2026లోగా విడుదల చేయాలని, జిడబ్ల్యు ఎంసి మౌలిక వసతులపై ఉన్నత స్థాయి ఆడిట్ ఆదేశించాలని, రహదారి పునర్నిర్మాణానికి 100 కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ కోరారు.

హెరిటేజ్, స్మార్ట్ సిటీ అయిన వరంగల్ ప్రతి సంవత్సరం వర్షాలతో విధ్వంసం కాకుండా, కేంద్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కార దిశగా మౌలిక వసతులు కల్పించాలని ఎంపీ కోరారు.

# అక్షిత వార్తకు స్పందించి చెత్త గల్లీ శుభ్రం

## మున్సిపల్ అధికారుల్లో కదలిక



చెత్తకు ఆలవాలం
దోమలకు నిలయం
అటు బడి... ఇటు అంగన్వాడి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ వాడలో అటు ప్రభుత్వ బడి ఇటు అంగన్వాడి మధ్యలో చెత్తా చెదారం రోడ్డు గత కొన్నేళ్లుగా ఉంది. ఈదులగూడ వాడలో చెత్తా గల్లికి ఉత్తరాన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల భవనం, దక్షిణాన అంగన్వాడి కేంద్రం ఉంది. గల్లీలో పిచ్చిమొక్కలు పెరుగగా పీకడం జరిగింది. కానీ ఆ చెత్తా అలాగే ఉంది. అంగన్వాడిలో ఐదేళ్ల లోపు పిల్లలు ఉండగా పాఠశాలలో 13 ఏళ్ల లోపు చదువుకుంటున్నారు. గల్లీలో పిచ్చిమొక్కలు చెత్తా చెదారం ఉండటం వల్ల దోమలు పెరిగి పిల్లలకు కుట్టే పరిస్థితి ఉంది. పిల్లలు ఉదయం నుండి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలలో విద్యార్థులు పాఠశాలలోనే ఉంటారు. చెత్తా చెదారం వల్ల దోమలు పెరిగి పిల్లలకు కుట్టే ప్రమాదం ఉందనీ ఆ ప్రాంత ప్రజలు అంటున్నారు. దోమలవల్ల మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు వ్యాధులు సంక్రమించే అవకాశాలున్నాయని ప్రజలు వాపోతున్నారు వెంటనే చెత్తా చెదారం తొలగించాలని కోరుతున్నారు.

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** చెత్తకు ఆలవాలం దోమలకు నిలయం అటు బడి ఇటు అంగన్వాడి అనే శీర్షికతో అక్షిత జాతీయ దినపత్రికలో వచ్చిన వార్తతో స్పందించిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మిర్యాలగూడ పట్టణం ఈదులగూడలో ఆ గల్లీలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు, చెత్తా చెదారం తొలగించారు. అంగన్వాడి సమీపంలో చెత్తా చెదారం ఉండటంతో ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత వార్తను చూసి ఆ సెక్టార్ సూపర్ వైజర్ కె.నాగమణిని పరిస్థితి పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో వెంటనే ఆమె అంగన్వాడి కేంద్రానికి చేరుకుని ఆ వార్డు ఆఫీసర్ చెత్తా చెదారం గురించి వివరించగా పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయించారు. ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాల, అంగన్వాడిల మధ్య గల్లి శుభ్రం కావడంతో పిల్లలు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్నికలకు సహకరించండి సత్తుపల్లి ఎం.వి.ఐ శ్రీనివాసరావు

## స్కూల్ బస్ యాజమాన్యాలతో రవాణా శాఖ అధికారులు




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** మూడవ విడతలో భాగంగా సత్తుపల్లి డివిజన్లో ఈనెల 17వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు స్కూల్ బస్సులుసమకూర్చిసహకరించాల్సిందిగా సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్( వెహికల్స్ నోడల్ ఆఫీసర్) జె. ఎన్. శ్రీనివాసరావు కోరారు.

బుధవారం ఆయన స్థానిక ప్రాంతీయ రవాణా కార్యాలయంలో ఎం .వి .ఐ రాజశేఖర్, ఏ. ఎం. వి. ఐ రాజశేఖర్ రెడ్డి లతో కలసి సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు, సింగరేణి మండలాలకు చెందిన స్కూల్ బస్సులు కలిగిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల వారితో సమావేశం నిర్వహించారు.ఈ మండలాల పరిధిలో గల మొత్తం 160 వరకు స్కూల్ బస్సులు వివరాలు తీసుకున్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది, సామాగ్రి తీసుకువెళ్లడం, తిరిగి తీసుకు రావడానికి 16, 17 తేదీలలో బస్సులు అందుబాటులో ఉంచాల్సిందిగా కోరారు. ఎన్నికల నిర్వహణను తమ బాధ్యతగా భావిస్తూదీనికి సహకరిస్తామని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు వారు రవాణా అధికారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రైవేటు విద్యాసంస్థల సంఘ నిర్వాహకులు నాయుడు వెంకటేశ్వరరావు, పసుపులేటి నాగేశ్వరరావు, ఇస్మాయిల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# చిదుముల ఉమకి ఘన నివాళులు అర్పించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లో బారుగూడెం 18 వ వార్డు కి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త చిదుముల రామారవు భార్య ఉమా దశదిన కర్మ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని వారి చిత్రపాఠానికి పూలు వేసి నివాళులు అరిపించారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కొంపల్లి మహేష్ యాకోబ్ మాజీ సర్పంచ్ పల్లెర్ల పాండు ఎన్నబోయిన నాగరాజు లక్ష్మీనారాయణ లింగయ్య మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న కేసిరెడ్డి సురేష్ రెడ్డి భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ షురూ



**గరిడేపల్లి, అక్షిత ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా డిసెంబరు 17న నిర్వహించే సర్పంచ్ ఎన్నికల నామినేషన్లను బుధవారం మండల వ్యాప్తంగా ప్రారంభం కాగా తొలిరోజు నామినేషన్ల పర్వం అంతంత మాత్రంగానే కొనసాగింది.మండలంలోని 33 గ్రామ పంచాయతీలు ఉండగా తొలిరోజు మండల వ్యాప్తంగా సర్పంచ్ పదవికి 15 వార్డు స్థానాలకు 18 కలిపి 33 నామినేషన్లు నమోదయ్యాయి కాగా పొనుగోడు గ్రామ సర్పంచ్ స్థానానికి 5 నామినేషన్లు వచ్చాయని ఆర్వో. శ్రీనివాస్ తెలిపారు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చులను పారదర్శకంగా చూపించడానికి నూతనంగా ఖాతాను తెర్చుకోవాలి గతంలో ఖాతా ఉన్న బ్యాంకులో లేదా ఏ ఇతర బ్యాంకు లోనైనా ఖాతా తీసుకోవచ్చని ఎన్నికల సంఘం తెలియజేసిందని పేర్కొన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా నూతన ఖాతా సమాచారాన్ని తెలియజేయాల్సి ఉంటుందని తెలిపారు.

# పదవి ముఖ్యం కాదు.. గ్రామ అభివృద్దే మా లక్ష్యం

## మా తండ్రి ఆశయం కోసం కృషి చేస్తాం

## కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి సూది అనూష రాజశేఖర్ రెడ్డి



**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా సూది అనూష రాజశేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ మా మామ సూది నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా చేశారని పార్టీ కోసం ఆయన అహర్నిశలు పోరాడారని ఈమధ్య కాలంలోనే లారీ ప్రమాదంలో మరణించారనీ ఆయన చిరకాల కోరిక గ్రామ సర్పంచిగా గెలుపొంది గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉండేది గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో ముద్దాపురం గ్రామంలో జనరల్ రిజర్వేషన్ రావడంతో మాకు అవకాశం దొరికిందని ఆయన చిరకాల కోరిక నెరవేర్చే కల సహకారమైందని అనుకొని కాంగ్రెస్ పార్టీ రెబల్ గా పోటీ చేయడం జరిగిందని గ్రామ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం తపించేవాడని అన్నారు అనంతరం వారి కుమారుడు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తన వంతుగా గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మా నాన్న కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా ప్రకటించాలని ఎమ్మెల్యే ని కోరారు. అదేవిధంగా నేటి కాలంలో దేశంలోనే యువకులు రాజకీయాలలోకి రావాలని పెద్దపీట వేస్తుందని గతంలో పదవులు అనుభవించిన వారికి అవకాశం ఇవ్వకుండా పార్టీలో పనిచేసిన నరసింహారెడ్డిని గుర్తించి మాకు ఒకసారి అవకాశం ఇస్తే గ్రామ ని నా సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని ముద్దాపురం గ్రామ ప్రజలు కూడా ఆలోచించి మా తండ్రి జ్ఞాపకార్థం గ్రామ ప్రజలు మీరు ఇచ్చే ఆశీర్వాదం సర్పంచి పదవి అని అన్నారు మా తండ్రి కోరిక నెరవేర్చుడం కుమారుడిగా నా కర్తవ్యం ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ముద్దాపురం గ్రామ ప్రజలను కోరారు.